ప్రజాజ్యోతి
బుధవారం । 1 । మే । 2024
ఖమ్మం

## ఖమ్మం ప్రధాన న్యాయమూర్తిగా రాజగోపాల్ బాధ్యతలు



ఖమ్మం లీగల్ ఏప్రిల్ 30 ప్రజాజ్యోతి.

ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా జి. రాజగోపాల్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. వీరి రాకను పురస్కరించుకొని జిల్లా జడ్జీలు న్యాయవాదులు కోర్టు సిబ్బంది సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్సిసి వారు గౌరవ వందనాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జిలు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, బార్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## రామసహాయం రఘురాంరెడ్డిని భారీ మెజారటీతో గెలిపించే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలదే : పొంగులేటి ప్రసాద్ రెడ్డి

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:



ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం గ్రామం లో మండల కాంగ్రెస్ నాయకులు వీరెల్లి అప్పారావు నివాసం లో ముఖ్య కార్యకర్తల సమావేశం లో పాల్గొన్న రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరులు కాంగ్రెస్ నాయకులు పొంగులే టి ప్రసాద్‌రెడ్డి.

మిగతా 2లో

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా యూత్ అధ్యక్షుడు

ఖమ్మం, ఏప్రిల్ 30 ,ప్రజాజ్యోతి:

లోక్సభ ఎన్నికల సమయంలో ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చింతనిపు కృష్ణ చైతన్య మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.



## ఎన్నికల అధికారులు పోలింగ్ యంత్రాల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### – జిల్లా కలెక్టర్ వి పి గౌతం



ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 30 ,ప్రజాజ్యోతి:

అధికారులు శిక్షణను సద్వినియోగం చేసుకొని, ఎన్నికల విధులు సమర్థ వంతంగా నిర్వర్తించాలని ఖమ్మం పార్లమెంట్

మిగతా 2లో

# దేశాన్ని ఐక్యంగా ఉంచాలంటే బిజెపిని గద్దె దించాలి

- మోడీ పాలనలో రాజ్యాంగ సంస్థలు, స్వతంత్ర వ్యవస్థలు నిర్వీర్యం
- ఇండియా కూటమి లక్ష్యం ఎన్డీఏను గద్దె దించటం
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి గెలుపు బాధ్యతగా తీసుకుంటాం..
- 16 నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు
- సీపీఐ(ఎం) ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- కార్పొరేట్లకు దోచిపెడుతున్న మోడీ : ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క
- బీజేపీ పాలనలో ప్రజల మధ్య విద్వేషాలు : రెవెన్యూ మంత్రి పొంగులేటి
- కాంగ్రెస్, కమ్యూనిస్టులకు అందుబాటులో ఉంటా : అభ్యర్థి రఘురాంరెడ్డి




ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 30. ప్రజాజ్యోతి:

దేశ ఐక్యతకు విఘాతం కలిగిస్తూ...రాక్షస శక్తిగా ముందుకొస్తున్న బీజేపీని ఎదుర్కొనేందుకే కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఒకే వేదికపైకి వచ్చి ఇండియా కూటమిగా ఏర్పడ్డారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో భువనగిరి పార్లమెంట్ స్థానం మినహా మిగిలిన 16 చోట్లా కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక ఎస్ఆర్ గార్డెన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) ఖమ్మం పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టివిక్రమార్క,

మిగతా 2లో

# దేశాన్ని ఐక్యంగా ఉంచాలంటే బిజెపిని గద్దె దించాలి

(మొదటి పేజి తరువాయి)

రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు అభ్యర్థి రఘురాంరెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అతిథులుగా హాజరయ్యారు.

## ఎన్డీఏను గద్దె దించడమే లక్ష్యం : తమ్మినేని వీరభద్రం..

పదేళ్ల మోడీ పాలనలో దేశానికి ప్రమాదకరంగా మారిన ఎన్డీఏ ప్రధాన శత్రువుగా ఇండియా కూటమి ఆవిర్భవించిందన్నారు. దీని ప్రధాన లక్ష్యం ఎన్డీఏను ఈ ఎన్నికల్లో గద్దె దించడమేనని తెలిపారు. బీజేపీ విధానపరంగా దేశ ఉనికికే ప్రమాదకరమన్నారు. బీజేపీ వెనుక ప్రజల మధ్య విద్వేషాలను రగిల్చే ఓ ఫాసిస్టు సిద్ధాంతం ఉందన్నారు. బీజేపీ హిందూ రాజ్యమంటే ఆ మతంలోని అగ్రకులాల రాజ్యమని వివరించారు. భారత రాజ్యాంగంలో ముఖ్య సారాంశం సమానత్వాన్ని రూపుమాపే సనాతన మనుధర్మాన్ని బీజేపీ ముందుకు తీసుకొస్తోందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అడ్డుతొలగించుకుంటే మనుధర్మాన్ని స్వేచ్ఛగా అమలు చేయాలనేదే బీజేపీ వ్యూహంగా పేర్కొన్నారు. ప్రతిపక్షాలే కాదు రాజకీయ పార్టీలన్నింటినీ నిర్వీర్యం చేసి ఏకవ్యక్తి రాజ్యంలా దేశాన్ని మార్చాలని మోడీ ప్రభుత్వం చూస్తోందన్నారు. ఆర్థిక దోపిడీని విశృంఖలం చేసేందుకు పూనుకుందని తెలిపారు. రాజ్యాంగ సంస్థలు, స్వతంత్ర వ్యవస్థలను నిర్వీర్యం చేసే చర్యలు...చివరకు వాక్‌స్వాతంత్ర్యాన్ని సైతం హరించేలా బీజేపీ వ్యవహరిస్తోందన్నారు. బీజేపీని ఓడించడం ద్వారానే దేశ ఐక్యత సాధ్యమన్నారు. రాజకీయాలు వ్యాపారమయం అయ్యాయని, అధికారంలో ఉన్న పార్టీ చుట్టూ తిరిగే పరిస్థితులు ఉత్పన్నమయ్యాయని తెలిపారు. రామసహాయం రఘురాంరెడ్డి స్థానికుడు, ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మ ఆయన స్వస్థలమని తెలిపారు. ఆయన గెలుపు బాధ్యతను సీపీఐ(ఎం) స్వీకరిస్తుందని, ఆయన అందుబాటులో ఉండి ప్రజాసేవ చేసేలా చూస్తానని తమ్మినేని మాట ఇచ్చారు.

## దేశ రక్షణకు ఏకం కావాలి : డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క..



దేశ రక్షణకు అందరం ఏకం కావాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు తాను స్వయంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయానికి వెళ్లి మద్దతు కోరానన్నారు. దేశ రాజకీయ పరిస్థితుల దృష్ట్యా సంఘటితంగా వెళ్దామని ముందుకు వచ్చిన సీపీఐ(ఎం) నాయకత్వానికి భట్టి కృతజ్ఞతలు తెలిపారు. దేశ సంపద ప్రజలకు చెందేలా చూడటమే కాంగ్రెస్, కమ్యూనిస్టుల లక్ష్యమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కొద్దిమంది పెట్టుబడిదారుల చేతుల్లో పెడుతున్న బీజేపీని సాగనంపడమే ధ్యేయంగా ముందుకెళ్దామన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు.

## సీపీఐ(ఎం) సహకారం మర్చిపోలేను : రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి...

తమ్మినేని సారథ్యంలో సీపీఐ(ఎం) సహకారంతోనే 2014లో నేను ఎంపీనయ్యానని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ విషయాన్ని తాను ఎప్పటికీ మర్చిపోనన్నారు. అలాగే రామసహాయం రఘురాంరెడ్డికి కూడా వెన్నుదన్నుగా నిలవాలని కోరారు. దేశంలో ఇందిరమ్మ ప్రభుత్వాన్ని తెచ్చుకున్నాక కామ్రేడ్లు కోరుకున్న పాలనను అందిస్తామన్నారు. ఈసారి ఎన్డీఏ కూటమిని ఇంటికి పంపి..నూటికి నూరుశాతం 'ఇండియా కూటమి' అధికారంలోకి వస్తుందని పొంగులేటి ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి సారథ్యంలో పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు. సీపీఐ(ఎం) ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య, ఎం.సుబ్బారావు, ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వర్లు, మాచర్ల భారతి, భూక్యా వీరభద్రం, బుగ్గవీటి సరళ, బంతు రాంబాబు, కళ్యాణం వెంకటేశ్వర్లు, వై.విక్రమ్, కొత్తగూడెం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏజే రమేశ్, మచ్చా వెంకటేశ్వర్లు, కారం పుల్లయ్య, కె.పుల్లయ్య, బ్రహ్మాచారి, కాంగ్రెస్ నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ, రాయల వెంకటేశ్వర్లు, మద్దినేని బేబిస్వర్ణకుమారి, మిక్కిలినేని నరేంద్ర పాల్గొన్నారు.



# గెలిపించే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలదే : పొంగులేటి ప్రసాద్ రెడ్డి

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ... గత అసంబ్లీ ఎన్నికల్లో మంగళగూడెం గ్రామం లో 564 మెజారిటీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మీ గ్రామం నుండి 700 పైచిలుకు మెజారిటీ తీసుకురావాలని ఆ బాధ్యత అప్పారావు అన్న పైన ఉంటుందని గుర్తు చేశారు. రైతులకి కూడా పంద్రాగస్టు లోపు 2లక్షల రూపాయిల రుణమాఫీ రేవంతన్న ప్రభుత్వం ఇస్తుందని దానితో పాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్నీ గ్యారెంటీలు ప్రతిఒక్క ఇంటికి చెరవేస్తం అని తెలియజేశారు. ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురాం రెడ్డి గెలుపులో భాగస్వాములు కావాలని కోరుతూ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు అన్నివేళలా అండగా ఉంటాం అని ప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరెల్లి అప్పారావు మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ నాపై నమ్మకంతో ఏ బాధ్యత ఇచ్చినా దానికి తగిన న్యాయం చేస్తానని అన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడి రఘురాం అన్నని భారీ మెజారిటీతో గెలిపించి తెలంగాణ రాష్ట్ర ఇచ్చిన సోనియా గాంధీ కి గిఫ్ట్ గా ఇచ్చి ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి నీ చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కల్లెం వెంకట్ రెడ్డి, పాలేరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోల్లం మహేష్ , మండల కాంగ్రెస్ నాయకులు మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, తమ్మినేని నవీన్, లింగా శ్రీను, కాంపటి వెంకన్న, కొప్పుల కిషన్ రావు, బోజడ్ల శ్రీనివాస్, బోజడ్ల రవి, బోజడ్ల వెంకటయ్య, వార్డ్ మెంబెర్స్ ఉసికల గురవయ్య, సిరికొండ స్వరూప, మర్సాపురి రాములు, రాయబరపు ముత్తాయ్య, కొప్పుల రామారావు, మేకల సత్యనారాయణ, నర్రా ముత్తయ్య, మమిల్లపల్లి బద్రయ్య,బొడ్డు కోటయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు వంశీ, సంపత్, నరేష్, వీరబాబు, అజ్జెష్, అరవింద్, నగేష్, ప్రసాద్, మహేష్,. మహేష్, గ్రామ కాంగ్రెస్ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# ఎన్నికల అధికారులు పోలింగ్ యంత్రాల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

## - జిల్లా కలెక్టర్ వి పి గౌతం

(మొదటి పేజి తరువాయి)

నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే, రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ లు అన్నారు. మంగళవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ అండ్ బిజి ఎన్ఆర్ ప్రభుత్వ కళాశాలల్లో పీవో, ఏపీవో, ఓపివోలకు విధులపై చేపట్టిన శిక్షణా కార్యక్రమాన్ని ఎన్నికల పరిశీలకులు, రిటర్నింగ్ అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పీవో, ఏపీవో, ఓపివోలు ఒక టీమ్ ల పూర్తి అవగాహనతో పనిచేయాలన్నారు. పోలింగ్, పోలింగ్ యంత్రాల నిర్వహణపై పూర్తి అవగాహన కల్గి వుండాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటించాలన్నారు. ఎన్నికల అధికారులు, బ్యాలెట్ యూనిట్, ఏజెంట్ ల సీటింగ్ నమూనా మేరకు చేపట్టాలన్నారు. పోలింగ్ యంత్రాల సమస్యలు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. మాక్ పోలింగ్, పోలింగ్ సందర్భంలో సాంకేతిక సమస్యలు ఎదురయినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ అధికారులు-1, 2, 3 లు ఎన్నికల సందర్భంలో ఏ ఏ విధులు నిర్వర్తించాలో మార్గదర్శకాల మేరకు నడుచుకోవాలన్నారు. మాక్ పోల్ పూర్తయ్యాక తప్పనిసరిగా క్లియర్ చేయాలన్నారు. బూత్ ఆక్రమణ, అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఎవరిని అనుమతించాలి, క్యూ నిర్వహణ ఎలా చేయాలి, ఓటర్ల గుర్తింపు ఏ విధంగా చేపట్టాలి, ఓటింగ్ తర్వాత క్లోజ్ బటన్, ఓటింగ్ యంత్రాల సీలింగ్, ఎన్నికల పత్రాల సీలింగ్, చట్టబద్ధమైన ఫారాలు పూరింపులపై అవగాహన కల్గివుండాలని వారు అన్నారు. ఎన్నికల సంఘం చే జారీచేసిన పీవో హ్యాండ్ బుక్, పూర్తిగా చదివి, ఏ సమయంలో ఏం చేయాలి తూ.చ. తప్పకుండా పాటించాలని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పోలింగ్ అధికారుల విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కల్పించారు. ఓటింగ్ యంత్రాలపై హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఓటు హక్కు ఉన్న పోలింగ్ సిబ్బందికి ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్ అందజేస్తున్నట్లు, దీనితో, ఆయా సిబ్బంది, వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. ఇతర నియోజకవర్గాల్లో ఓటుహక్కు ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ జారీచేయనున్నట్లు వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు ఎల్. రాజేందర్, మధు, మాస్టర్ ట్రేయినర్లు శ్రీరామ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శిక్షణ నోడల్ అధికారి అలీం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షా ఫలితాలలో అరుణోదయ విజయభేరి...

### 10 జిపిఎ సాధించిన ముగ్గురు విద్యార్థులు

పెనుబల్లి, ఏప్రిల్ 10, ప్రజాజ్యోతి :



పెనుబల్లి మండల కేంద్రంలోని అరుణోదయ మెరిట్ స్కూల్ విద్యార్థులు మంగళవారం విడుదలైన తెలంగాణా రాష్ట్ర పదవ తరగతి పరీక్షా ఫలతాల్లో 100 శాతం ఉత్తీర్ణత తో పాటుగా ముగ్గురు విద్యార్థులు 10 జిపిఏ సాధించారు. వీరిలో వంగా రామ్ చరణ్ (తండ్రి యాలాద్రి), పడిగల సాయి నందిని (తండ్రి మధుసూదన్ రావు), చీమకుర్తి తనూజ (తండ్రి రాజేశ్వర చారి) లు ఉన్నారు. కేలోత్ మౌనిక ( తండ్రి చిన్న రాము) అనే విద్యార్థిని 9.8 జిపిఏ సాధించారు. ఈ ఫలితాలపై పాఠశాల డైరెక్టర్స్ బోడపట్ల శంకర్, వాంకుడోత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రత్యేక శ్రద్ధ, ఉపాధ్యాయులు నిరంతర కృషి, తల్లిదండ్రుల సహకారంతోనే ఈ ఉత్తమ ఫలితాలు సాధించామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల యొక్క సహకారం తమ స్కూలుపై ఇలాగే కొనసాగిస్తే, రాబోయే రోజుల్లో మరిన్ని అద్భుతమైన విజయాలు సాధించి విద్యార్థుల భవిష్యత్తుకు పూలబాటలు వేస్తామని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ నేతాజీ ప్రసాద్ ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు.

# లోక్ సభ ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు ఉంటే మాకు తెలియజేయండి

### ఖర్చు వ్యయ అబ్జర్వర్స్ అరుణ్ ప్రసాత్ కృష్ణస్వామి

ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి

లోకసభ సాధారణ ఎన్నికలు-2024 దృష్ట్యా ఖమ్మం నియోజకవర్గానికి సంబందించిన ఫిర్యాదులు ఏమైనా ఉన్నట్లైతే తమకు తెలియజేయాలని ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్స్ (వ్యయ పరిశీలకులు) అరుణ్ ప్రసాత్ కృష్ణసామి (ఖమ్మం, పాలేరు, మధిర అసెంబ్లీ సెగ్మెంట్లు (ఫోన్ నెం. 9398560944), శంకర నంద్ మిశ్రా (వైరా, సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్లు (ఫోన్ నెం. 9398559986) లు తెలిపారు. మంగళవారం ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్స్ ఒక ప్రకటనలో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఖమ్మం లోకసభ నియోజకవర్గ ఎన్నికల్లో వ్యయానికి సంబంధించిన ఉల్లంఘనలు, ఫిర్యాదులు ఏమైనా ఉన్నట్లైతే, వాటిని స్వయంగా స్వీకరించడానికి ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్ గెస్ట్ హౌజ్ లో అందుబాటులో ఉంటామని తెలిపారు. తమకు వచ్చే ఫిర్యాదులపై స్పందించి చర్యలు తీసుకుంటానని వారు పేర్కొన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేయదలచిన వారు స్వయంగా గాని లేదా ఫోన్ ద్వారా గాని ఫిర్యాదులు చేయవచ్చని వారు తెలిపారు.

# ప్రభుత్వ,ప్రైవేటు స్కూల్లో పది ఫలితాల్లో ప్రభంజనం

ముదిగొండ, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి:

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన పది ఫలితాలలో మండలంలో 15 ప్రభుత్వ హైస్కూల్స్ తోపాటు, బిసి,ఎస్సీ గురుకుల పాఠశాలలు,కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం,నాలుగు ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థిని,విద్యార్థులు 94 శాతం నుండి 100% ప్రతిభా కనపరిచి అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాలలో టాపర్స్గా నిలిచి విజయ ప్రభంజనంతో సత్తా చాటారు.మండలంలో ప్రభుత్వ,ప్రవేట్ హైస్కూల్సలో విద్యార్థిని విద్యార్థులు 642 మంది పది పరీక్షలు రాయగా 604 మంది పాసయ్యారని ఎంఈఓ బివి రామాచారి తెలిపారు.వీరిలో ముదిగొండ, బాణాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన జి మనశ్రీ,టీ తరుణ్ 9.8 జిపిఎస్ సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచారు. కమలాపురం,సాయి మెరిట్,ప్రైవేట్ పాఠశాలకు చెందిన పి నవీన్ కుమార్,బి వంశీ,పదికి పది జీపీఏ సాధించి మండలంలో టాపర్స్ గా నిలిచారు.గోకినేపల్లి గీతాంజలి ప్రైవేట్ పాఠశాల కు చెందిన పి చంద్రసిద్ధార్థ 9.7,ఎం రవి,9.3,ఎస్కే నజీర్ బాబా 9.0 ఉత్తమ గ్రేడ్లు పొంది నూరు శాతం ఫలితాలను సాధించి మరోసారి విజయం పరంపరం కొనసాగించారు.పది ఫలితాల్లో విజయకేతనం ఎగరేసిన విద్యార్థిని,విద్యార్థులను సాయి మెరిట్,గీతాంజలి పాఠశాల కరస్పాండెంట్లు కందుల శంకరయ్య,వై నాసరయ్య అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

### రవీంద్రభారతి నూరు శాతం ఫలితాలు

మండలంలోని అమ్మపేట రవీంద్రభారతి ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులు 10కి పదిమంది పాస్ అయ్యి నూరు శాతం ఫలితాలు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు.నూరు శాతం ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఎంవి రమణ ప్రిన్సిపాల్ డైరెక్టర్ రాజేశ్వరి,ప్రిన్సిపాల్ నరేష్ కుమార్,ఇన్చార్జి అజీజ్ పాష అధ్యాపక బృందం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు







పి నవీన్ కుమార్



బి. వంశీ

# మత్స్యకారుల మధ్య ఘర్షణ పోలీస్ పహారా మధ్య చేపల వేట



తిరుమలాయపాలెం, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి :

మత్స్యకారుల ఇరు వర్గాల మధ్య ఘర్షణ రావటంతో పోలీస్ పహారా మధ్య చేపల వేట కొనసాగిస్తున్న సంఘటన మండల పరిధిలోని కాకరవాయి మద్దుల చెరువులో చోటుచేసుకుంది మత్స్యకారుల సొసైటీ సంఘం అధ్యక్షుడు మండలి ఎల్లయ్య తెలిపిన వివరాలు ప్రకారం కాకరవాయి మద్దుల చెరువు విస్తీర్ణం సుమారు 170 ఎకరాలు ఉండగా మత్స్యశాఖ సొసైటీ సంఘ సభ్యులు కాకరవాయి ముజాహి తిపురం గ్రామాలకు చెందిన సుమారు 90 మంది సభ్యులు ఉండగా మద్దుల చెరువులో ఇరువర్గాల మధ్య ఘర్షణ రావటంతో గత నాలుగు సంవత్సరాల నుండి చేపల వేట కొనసాగించడం లేదు ఇట్టి క్రమంలో సంఘ అధ్యక్షుడు మండల ఎల్లయ్య చెరువులో నీళ్లు తగ్గిపోవడంతో చేపలు ఒత్తిడి పెరిగి చనిపోతాయని ఉద్దేశంతో మత్స్యశాఖ అధికారుల అనుమతితో ఇటీవల కాలంలో చేపలు వేట కొనసాగించేందుకు నిర్ణయించగా ఇరువు వర్గాల మధ్య ఘర్షణ లో కొందరికి గాయాలు కాగా స్థానిక పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయ్యాయి ఇట్టి క్రమంలో మత్స్య శాఖ అధికారులు మత్స్యకార సంఘ సభ్యులకు ఘర్షణ రాకుండా పోలీస్ పహారా మధ్య మత్స్య శాఖ అధికారులు మద్దుల చెరువులో చేపల వేట కొనసాగించారు. మళ్లీ అధికారులు చెప్పేంతవరకు ఇరువర్గాలు చేపలు వేట కొనసాగించద్దని పోలీస్ మత్స్యశాఖ అధికారులు చెప్పినప్పటికీ కాకరవాయి గ్రామానికి చెందిన తావడబోయిన కృష్ణ అతని అనుచరులు రహస్యంగా మంగళవారం తెల్లవారుజామున చేపలు పట్టించి వాహనాల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలించారని మండలి ఎల్లయ్య తరపున మత్స్యకారులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. మత్స్యశాఖ, పోలీస్ అధికారులు చెప్పినప్పటికీ రహస్యంగా చేపలు పట్టడం ఏంటని మండలి యల్లయ్య మండిపడుతున్నాడు మత్స్యశాఖ ఏడి ఆంజనేయస్వామి తాడబోయిన కృష్ణ వర్గానికి సహకరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. చెరువులో టన్నుల కొద్ది చేప చనిపోతే గుంత తీసి చేపలను పూడ్చి పెట్టారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మత్స్యశాఖ ప్రజలకు జీవన ఆధారమైన చేపలు కట్టేందుకు అధికారులు సహకరించాలని రహస్యంగా చేపలు పట్టించిన తడబోయిన కృష్ణ పై చర్యలు తీసుకోవాలని మండలి ఎల్లయ్య డిమాండ్ చేస్తున్నారు

# బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి

### ఉసికల సురేష్ రాజీనామా

బోనకల్, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి:



బీఆర్ఎస్ పార్టీకి మండలంలో షాక్ తగిలింది.పార్టీ మండల కార్యవర్గ సభ్యుడిగా ఉన్న పెద్దబీరవల్లి గ్రామానికీ చెందిన ఉసికల సురేష్ మంగళవారము బీఆర్ఎస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి,కార్య వర్గ సభ్యత్వానికి రాజీనామా చేశారు.తన రాజీనామాలేఖను మండల అధ్యక్షుడు చెబ్రోలు మల్లికార్జున రావుకు పంపించినట్లు ఆయన తెలిపారు..

## పువ్వాడ నాగేశ్వరరావును పరామర్శించిన కెసిఆర్

ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి.



సిపిఐ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖరరావు వారిని ఆప్యాయంగా పలకరించి పరామర్శించారు. అదేవిధంగా వారి యోగ క్షేమాలను తెలుసుకొని, వారు అనారోగ్యం నుండి త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కెసిఆర్ వెంట పువ్వాడ తనయుడు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మరియు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు

## మాలల మద్దతు కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డికే

### మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి చెన్నయ్య

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి :



కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను తొలగిస్తామని, రాజ్యాంగాన్ని మార్చివేస్తామని ఆ పార్టీ పెద్దలే చెబుతున్నారని రిజర్వేషన్లతో పాటు రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలంటే కేంద్రంలో బిజెపిని గద్దేధించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి చెన్నయ్య పిలుపునిచ్చారు. మంగళవారం నాడు పిండిప్రోలు లో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్ గోపోజు రమేష్ బాబు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య పాల్గొని ప్రసంగించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశం లో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్, మన్నె శ్రీదర్ రావు లతో కలిసి చెన్నయ్య మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామి రెడ్డి ని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన దళిత బహుజనులకు విజ్ఞప్తి చేశారు బిజెపి పాలనలో దళిత గిరిజన మైనార్టీలతోపాటు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వారిపై దాడులు నిత్యం జరుగుతున్నాయని ఈ దేశ మెజారిటీ ప్రజలకు రక్షణతో పాటు ప్రజాస్వామ్యాన్ని పరి రక్షించాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితులకు మూడు ప్రత్యేక కార్పొరేషన్లతోపాటు అన్ని కులాల అభివృద్ధికి కార్పొరేషన్ లను ఏర్పాటు చేశారని దళిత బహుజనులు మరింత అభివృద్ధిలోకి రావాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని చెన్నయ్య పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ పాలనలో ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారని దళితులకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదని సబ్ ప్లాన్ నిధులను సైతం పక్కదారి పట్టించారని చెన్నయ్య ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్ బాబు, మన్నె శ్రీదర్ రావు, మాల మహానాడు జిల్లా నాయకులు గోపోజు పిచ్చయ్య, జి.రఘు, పప్పుల నరసింహ రావు, పప్పుల బోసు గోపోజు చిరంజీవి, జి.నాగరాజు పప్పుల ప్రసాద్, పప్పుల శ్రీనివాసరావు, కామల్ల వీరభద్రం, మెట్టు రవి తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో 9.7జిపిఏ సాధించిన దొండపాటి హర్షిత

బోనకల్, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి:

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదో తరగతి ఫలితాలలో రావినూతల గ్రామానికి చెందిన దొండపాటిసత్యనారాయణ,స్వరూప దంపతుల కుమార్తె దొండపాటి హర్షిత శ్రీ సాయి 9.7జిపిఏసాధించింది. ఈ సందర్భంగా 9.7 జిపిఎస్ సాధించిన హర్షిత శ్రీ సాయి కి సీపీఎం పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వర రావు,పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## తాటిచెట్టు కిందపడి కల్లుగీత కార్మికుడు మృతి

ముదిగొండ, ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి:

తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా భూమిలో ఉన్న చెట్టుకు చెట్టే వేళ్ళతో సహా పెగిలించుకొని కిందపడటంతో చెట్టు పైనున్న గీత కార్మికుడు నేలపై పడి తీవ్ర గాయాలలై మృతి చెందిన సంఘటన మండల పరిధిలో బాణాపురం గ్రామంలో మం గళవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం బాణాపురం గ్రామానికి చెందిన మరికంటి నాగేశ్వరరావు (60) కల్లుగీత కార్మికుడుగా జీవనం సాగిస్తున్నారు. రోజువారి దినచర్యలో భాగంగా కల్లు గీసేందుకు గ్రామ సమీపాన చెరువు కట్టకు ఉన్న తాటి చెట్లు ఎక్కేందుకు వెళ్లి తాటికల్లు తీసి కొంతమంది కల్లు ప్రియులకు పోసి మరో తాటిచెట్టు ఎక్కటానికి వెళ్లిన నాగేశ్వరరావు చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా అప్పటికే వేర్లు





బాణాపురంలో తాటిచెట్టు పైకెక్కి కల్లు గీస్తుండగా చెట్టే ఊడిపడటంతో కింద పడి తీవ్ర గాయాలై గీత కార్మికులు నాగేశ్వరరావు మృతి చెందిన దృశ్యం.

కుళ్లిపోయి,భూమిలో ఉన్న తాటి చెట్టు ఒక్కసారిగా పెగిలించుకొని కింద పడటంతో నాగేశ్వరరావు నేలపై పడటంతో తీవ్రగాయాలై సంఘటన స్థలములోని మృతి చెందాడని స్థానికులు తెలిపారు. మృతుడు నాగేశ్వరరావుకు భార్య పిల్లలు ఉన్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా కల్లుగీత కార్మికులు ప్రమాదవశాత్తు తాటిచెట్లపై నుండి కింద పడి మృతి చెందిన సందర్భాలు అనేకం,మొదటిసారి ఇక్కడ మాత్రం భూమిలో ఉన్న చెట్టుకు చెట్టే వేళ్ళతో సహా కిందపడి గీత కార్మికుడు మృతి చెందటం గమనార్హం.

## పార్టీ నిర్ణయం మేరకే పని చేస్తాం

### మండేపూడి శ్రీనివాసరావు

కారేపల్లి, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి

మే నెల 13వ తారీఖున జరగబోవు పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం ఆదివారం సింగరేణి గ్రామంలో ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, మండలాధ్యక్షుడు మండేపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండేపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ పార్లమెంటు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ప్రత్యక్షంగా బరిలో లేకపోవడంతో రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు పనిచేస్తామన్నారు. దీనికి సంబంధించి మండలంలోని గ్రామ శాఖల బాధ్యులు, ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర పార్టీ ఎవరికి మద్దతు ఇవ్వాలని అంశంపై చర్చిస్తుందని దానికి అనుగుణంగా మండల స్థాయిలో పనిచేసే తెలుగుదేశం బలాన్ని చాటి చెబుతామన్నారు. రాష్ట్ర పార్టీ నిర్ణయం తీసుకొని పక్షంలో మరొకసారి మండల బాధ్యులతో సమావేశం నిర్వహించి అందరి నిర్ణయం మేరకు ఎన్నికలలో పాల్గొంటామన్నారు. తెలుగుదేశం ఓటింగ్, కార్యకర్తలు అలాగే చెక్కుచెదరకుండా ఉన్నారని ఈ విషయం మరొకసారి పార్లమెంట్ ఎన్నికల్లో చాటి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంచి రమేష్, దుగ్గినపూడి కొండలరావు, చిన్ని శ్రీనివాసరావు, బొగ్గారపు ముఖర్జీ, రావూరి నాగేశ్వరరావు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, గంగరబోయిన శ్రీనివాసరావు, కాసాని లక్ష్మీనారాయణ, బందేలి, పాటి వెంకటేశ్వర్లు, సక్రు, రామకృష్ణ, ముప్పారపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో యూనివర్సల్ ముందంజ

తల్లాడ, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి

ప్రభుత్వం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో స్థానిక యూనివర్సల్ విద్యాలయంకు చెందిన బి.హర్షితరెడ్డి 10 కి 10 జి.పి.ఏ సాధించి తల్లాడ మండలంలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. నివాస్ 9.8, షేక్. శాలిహా 9.8,. జెస్వంత్ 9.8, ఉదయనగ 9.8 సాధిచారు. 9 జిపిఏకు పైగా 16 మంది విద్యార్థులు సాధించారు. మొత్తం 32 మంది ఉత్తీర్ణులై పాఠశాల కీర్తిని పెంపోందిచారు. ఈ విజయం సాధించడం పట్ల యూనివర్సల్ విద్యాలయం కరస్పాండెంట్ టీ కె. ప్రసన్నన్ ,డైరెక్టర్ టీ కె. మేరీ సోఫియా, ఇంచార్జి ప్రిన్సిపాల్ యాకుబ్, సబ్జెక్టు టీచర్స్ మోహన్, రవి, నగేష్, బీజాన్ రమేష్, మనీషా, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులుగా సురేందర్ మనియార్

కారేపల్లి, ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి :
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులుగా కారేపల్లికి చెందిన ప్రముఖ వ్యాపారి సురేందర్‌మనియార్ నియమితులైనారు. దీనికి సంబంధించి నియామకపత్రాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ చేతుల మీదిగా అందుకున్నారు. కారేపల్లికి చెందిన సురేందర్ మనియార్ కుటుంబం కాంగ్రెస్ కుటుంబం కావటంతో పార్టీ కార్యక్రమాలలో సురేందర్ మనియార్ చురుకుగా పాల్గొంటున్నారు. సురేందర్ మనియార్ సేవలను గుర్తించిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు నియమించటానికి సిఫార్స్ చేసారు. తనను జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులుగా నియమించటం పట్ల సురేంధర్ మనియార్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

### నూరు శాతం ఫలితాలు సాధించిన

# ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాల

## ఫలితాలలోనే కాదు పర్యావరణ పరిరక్షణలోనూ ప్రథమ స్థానం

## -హెచ్ఎం నామనాయక్

కారేపల్లి,ఏప్రిల్30,ప్రజాజ్యోతి :
సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నూరు శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించటం విశేషం .పదవ తరగతిలో 42మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 42 మంది ఉత్తీర్ణత సాధించారు. కే. సంతోష్ అనే విద్యార్థి 8.3 జిపిఏతో ప్రథమ స్థానం పొందారు. ప్రధానంగా పాఠశాల లో విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేందుకు వీలుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామ నాయక్ పర్యవేక్షణలో ఉపాధ్యాయులు సిబ్బంది చేస్తున్న కృషి ఫలితంగానే పది ఫలితాలలో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు .పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన పచ్చని గార్డెన్ చూపరులను విశేషంగా ఆకట్టుకుంటుంది .ఈ ఆశ్రమ పాఠశాలకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు అనువుగా పరిశుభ్రమైన వాతావరణం కలిగి ఉండటం విశేషం .ఐటీడీఏ ద్వారా పాఠశాల అభివృద్ధి కోసం నిధులు విడుదలైన క్రమంలో వాటిని సరైన రీతిలో వ్యయం చేస్తూ విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా గార్డెన్స్ సౌకర్యం కల్పించడం జరిగింది .వేసవి కాలంలో సైతం చెట్లకు నీరు అందించడంలో హెచ్ఎం సెలవులు అయినా క్రమం తప్పకుండా పాఠశాలకు వస్తూ గార్డెన్ పరిరక్షణను పరిశీలించడం గమనార్హం. ఈ పాఠశాలకు ప్రత్యేక క్రీడా మైదానం ఉండడంతో ఇటీవల కాలంలో వివిధ పాఠశాలల క్రీడా పోటీలు కూడా నిర్వహించారు. ఐటీడీఏ పరిధిలోని పాఠశాలల పనితీరు పర్యవేక్షణ పరిశీలించిన అధికారులు ఈ ఆశ్రమ పాఠశాలకు ఎన్నో అవార్డులు, రివార్డులు సైతం అందించారు. పది ఫలితాలపై హెచ్ఎం నామా నాయక్ మాట్లాడుతూ మంచి ఫలితాల సాధన మా లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థికి ఉన్నత స్థానం లభించేలా ఉపాధ్యాయ సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారన్నారు .పరిసరాలు పచ్చదనం ప్రాధాన్యతినిస్తూ మరిన్ని మౌలిక వసతులు లభించేలా తమ వంతు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలి

## గూగులోత్ పద్మమంగ్య నాయక్.

కారేపల్లి, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి :
ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామసహాయం రఘురాంరెడ్డి గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మండల కాంగ్రెస్ నాయకులు, పాత కమలాపురం మాజీ సర్పంచ్ గుగులోత్ పద్మమంగ్యా నాయక్ దంపతులు అన్నారు. మండల పరిధిలోని పాత కమలాపురంలో మంగళవారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థిని గెలిపిస్తే , జిల్లా అభివృద్ధి చెందుతుందని, అందుకే రఘురాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడానికి నాయకులు, కార్యకర్తలు అలుపెరగని సైనికుల్లా కృషి చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.

# పదో తరగతి ఫలితాల్లో 9.3 జిపిఏ సాధించిన బాణోత్ కార్తీక్



బోనకల్, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:
రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదో తరగతి ఫలితాలలో బోనకల్ గ్రామానికి చెందిన బాణోత్ మురళీ , బాణోతు పార్వతి దంపతులు కుమారుడు బాణోత్ కార్తిక్ 9.3 జిపిఏ సాధించాడు కార్తిక్ బోనకల్ మహాత్మ జ్యోతి బాపూలే బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల నందు పదవ తరగతి విద్యను అభ్యసించాడు. ఈ సందర్భంగా 9.3 జిపిఎస్ సాధించిన బాణోతు కార్తిక్ నీ మాజీ జెడ్పీటీసీ బానోత్ కొండా,బోనకల్ గ్రామస్తులు అభినందించారు

# నగరంలో నామా విస్తృత ప్రచారం

ఖమ్మం,ఏప్రిల్ 30, ప్రజా జ్యోతి:




ఖమ్మం లోక్సభ బిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు మంగళవారం నగరంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా మయూరి సెంటర్ వద్ద ఆటో నడిపి, ఆటో డ్రైవర్లను ఓట్లు అభ్యర్థించారు. ఆటో కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాత బస్టాండ్ లో ప్రయాణికులను కలిసి వారి సమస్యలను తెలుసుకొని కాసేపు ముచ్చటించారు. అదేవిధంగా నగరంలోని పలు షాపింగ్ మాల్స్ లలో కలియ తిరిగి వర్కర్ల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తనను మరో మారు భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# పది పరీక్షా ఫలితాల్లో శ్రీ గ్లోబల్, శ్రీ ఆదర్శ, కస్తూరిబా, స్కూల్స్ విద్యార్థుల ప్రతిభ

చింతకాని, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి :
పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నాగులవంచ శ్రీ గ్లోబల్ శ్రీ ఆదర్శ హై స్కూల్స్ విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనపరిచారు. శ్రీ గ్లోబల్ పాఠశాల విద్యార్థుల్లో బుడిగం అభిషేక్ 9.7 జీపీఏ సాధించడం జరిగింది. తోటకూరి స్వాతి 9.5, జీపీఏ, షేక్ శైను 9.5, ఆర్యాల్ వినీషా 9.5, గోంగూర పూజిత 9.5, జిపిఏ సాధించడం జరిగింది. గుర్రం విష్ణువర్ధన్ 9.3, భీమ పంగి ఇమ్మానియేల్ 9.3, మహమ్మద్ లూబన్న,9.3, టేకుమట్ల సాయి ప్రసన్న 9.2, గువ్వలగుంటి ఉషశ్రీ 9.2, మునుగోటి మధుకర్ 9.0, మద్దినేని ఉష శ్రీ 9.0 జిపిఏ సాధించడం జరిగింది.పాఠశాలలో చదివిన విద్యార్థుల్లో 12 గురు 9 ం గ్రేడ్ పాయింట్లు సాధించగా... 10 మంది విద్యార్థులు 8ం జీపీఏ సాధించారు. తెలుగు సబ్జెక్టులో 11 మంది విద్యార్థులు 10 జీపీఏ, ఇద్దరు విద్యార్థులు హిందీ సబ్జెక్టులో 10 మంది విద్యార్థులు ఇంగ్లీష్ సబ్జెక్టులో, మాథ్స్ సబ్జెక్టులో 5 గురు సోషల్ సబ్జెక్టులో 13 విద్యార్థులు 10 జిపిఏ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విజయం సాధించిన నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయం విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనపరిచారు. పాఠశాల విద్యార్థుల్లో రౌతు మోనోవర్ష, పండగ లోహిత్ ఇద్దరు విద్యార్థులు 9.7 జీపీఏ సాధించారు. మాగం అనూష 9.5 జీపీఏ, కందిమళ్ళ శ్రీవిద్య 9.3 జీపీఏ, గార్లపాటి భరత్ 9.3 జీపీఏ, బంధం వర్షిత 9.2 జీపీఏ, వల్లకాటి పూజ 9 జీపీఏ సాధించారు. పాఠశాలలో చదివిన విద్యార్థుల్లో 7గురు విద్యార్థులు 9 ం గ్రేడ్ పాయింట్లు సాధించగా... 18 మంది విద్యార్థులు 8ం జీపీఏ సాధించారు. తెలుగు సబ్జెక్టులో 11 మంది విద్యార్థులు 10 జీపీఏ, సోషల్ లో ఏడుగురు విద్యార్థులు, హిందీ, ఇంగ్లీష్, మ్యాథ్స్ లో 11 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. లచ్చగూడెం కస్తూర్బా విద్యార్థులు జి శిరీష 9.2 .

# పగడాల మంజులకు ఘన సన్మానం

కారేపల్లి, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:



పార్లమెంట్ ఎలక్షన్ లలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇల్లందు కోఆర్డినేటర్ గా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు, పార్టీ సీనియర్ నాయకురాలు పగడాల మంజుల ఎన్నికైనందుకు గానూ హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ కారేపల్లి పట్టణ అధ్యక్షులు పోలగాని శ్రీనివాసరావు మంజులను కారేపల్లి లోని వారి స్వగృహంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి ,శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోల గాని మాట్లాడుతూ మంజులను ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ గా ఎంపిక చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి, వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి శ్రీనివాసరావు ,సంగు నాగయ్య, గద్దమీద రామారావు ,సుధాకర్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో భరత్ విద్యార్థుల ప్రభంజనం

## అత్యధిక రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన ఏకైక విద్యా సంస్థ

మధిర, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:



పట్టణంలోని భరత్ టెక్నో స్కూల్ విద్యార్థులు మంగళవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ చూపించారని విద్యా సంస్థల అధినేత సేలం వెంకటరెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన ఉజ్వల్, అనిల్, అనూష, ఆశ్చర్య లేఖన,బిందు రాష్ట్రస్థాయిలో 5 గురు 10/10 ర్యాంకులు సాధించారని అలాగే ఐదుగురు విద్యార్థులు 9.8 పాయింట్లు,24 మంది విద్యార్థులు 9.0 పాయింట్లు పైగా సాధించినట్లు అలాగే పరీక్షకు హాజరైన ప్రతి ఇద్దరిలో ఒకరికి 9.0 పాయింట్లు సాధించినట్లు ఆయన తన సంతోషాన్ని ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, డీన్ రవీందర్ రెడ్డి,ఉమా, స్రవంతి, నాగరాజు పాషా, అజీమ్, గణేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాలక్ష్మీపురం కెజిబివిలో నూరు శాతం ఉత్తీర్ణత

ముదిగొండ, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:

మండల పరిధిలోని న్యాలక్ష్మీపురం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 40 మంది విద్యార్థినులకు గాను,40 మంది పాస్ అయ్యి నూరు శాతం ఫలితాలను సాధించినట్లు ఎస్ఓ బండారు ఇందిరా తెలిపారు.కస్తూర్బాగాంధీ విద్యార్థినిలు సాధించిన ఫలితాల్లో ప్రథమ స్థానంలో ఇద్దరు బి.హారిక 8.8,జి.ప్రణవి 8.8, ద్వితీయ స్థానంలో ఇద్దరు బి.నాగేశ్వరి 8.7, వి.రేమశ్రీ 8.7,తృతీయ స్థానంలో జే అనుష్క 8.3, బి.ఝాన్సి 8.3, కె.పల్లవి 8.3, కె శ్రావణి 8.3 జిపిఏతో కస్తూర్బాపాఠశాల టాపర్స్ గా నిలిచారు. అనంతరం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిరా మాట్లాడుతూ వందకి వంద శాతం ఉత్తీర్ణతతో అంచలంచలుగా బాలికలు ఉత్తమ ఫలితాలు సాధించినందుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఫలితాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను పాఠశాల ఎస్ఓ బి ఇందిరా ఉపాధ్యాయునిలు,తల్లిదండ్రులు అభినందించారు.

### పదవ తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో

# మొదటి స్థానంలో షైన్ హైస్కూల్

## సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు

## విద్యార్థులకు అభినందనలు తెలియజేసిన కరస్పాండెంట్ సంజీవరెడ్డి

బోనకల్, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:

పదవ తరగతి ఫలితాలలో మండల కేంద్రంలోని షైన్ హై స్కూల్ విద్యార్థులు 100% ఉత్తీర్ణతతో అత్యుత్తమ ఫలితాలను సాధించారు.మండల స్థాయిలో మొదటి ర్యాంకు సాధించి షైన్ ప్రభంజనం సృష్టించారు.నివేదిత 9.8 గ్రేట్ పాయింట్స్ తో మొదటి స్థానం సాధించగా,జి కావ్య, సిహెచ్ సౌమ్య, బి శ్రీనిధి లు 9.5 గ్రేడ్ పాయింట్ల సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరితో పాటు మరి కొంతమంది ఉత్తమ గ్రేడ్ పాయింట్లు సాధించారు.తమ పాఠశాల నుంచి 9.8 జిపిఏ సాధించిన సిహెచ్ నివేదిత తో పాటు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ యరమల సంజీవ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు వారికి అభినందనలు తెలిపారు.

# లక్ష్య టాలెంట్ స్కూల్ ప్రభంజనం

పెనుబల్లి, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి):



పెనుబల్లి మండల కేంద్రంలోని టాలెంట్ స్కూల్ నందు మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఇద్దరు విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. వారిలో ఈలప్రోలు ప్రేమ్ చంద్ 10 జిపిఎ (తండ్రి లక్ష్మీనారాయణ), కాకన బోయిన హేమంత్ సాయి 10 జిపిఎ(తండ్రి నరసింహారావు). ఇంకా పుత్సల మధు గీతిక 9.8(తండ్రి ప్రకాష్), తెనాలి కీర్తి 9.8(తండ్రి నరసింహారావు), రావుల లిఖిత 9.8(తండ్రి కిషోర్). ఐదుగురు విద్యార్థులు 9.7, మొత్తంగా 22 మంది విద్యార్థులు 9.0 జిపిఎ పైన సాధించారు. మొత్తంగా 41 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 41 మంది పాస్ అయ్యారు. వరుసగా 6వ సారి 100 శాతం రిజల్ట్ సాధించడం గనార్హం.

# సింగరేణి టీడీపీ మండల కమిటీలో మార్పు లేదు

## కారేపల్లి మండల అధ్యక్షులు పోలూరి రామారావు

కారేపల్లి, ఏప్రిల్30, ప్రజాజ్యోతి :



సింగరేణి మండలంలో టీడీపీ పాత మండల కమిటీ మాత్రమే కొనసాగుతుందని,ఇటీవల కారేపల్లి మండల కమిటీ రద్ద యినట్లు కొంతమంది అవస్త వాన్ని ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ సింగరేణి మండల అధ్యక్షులు పోలూరి రామారావు అన్నారు. పోలూరి రామారావు అధ్యక్షతన శ్రీమద్వి రాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలూరి రామారావు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ వైరా ఇంచార్జ్ ఆదేశానుసారం పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉంటామని,మండల కమిటీ రద్దయి కొత్త మండల కమిటీని ఏర్పాటు చేసినట్లు కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని,అది ముమ్మాటికి అవాస్తవమని అన్నారు.

కొత్త కమిటీని ఏర్పాటు చేసుకునే వరకు పాత మండల కమిటీ మాత్రమే కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బోడ మంగీలాల్,రైతు సంఘం అధ్యక్షులు దూదిపాల్ల భాస్కరరావు,తెలుగు యువత అధ్యక్షులు భూక్యా రాంబాబు,బీసీ సెల్ అధ్యక్షులు కోటా చారి,ఎస్టీ సెల్ అధ్యక్షులు ఆలెం వెంకన్న,తెలుగుదేశం పార్టీ నాయకులు ఎండి యాకుబ్ ఆలీ,రాంబాబు, నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలోకి కొనసాగుతున్న చేరికల పర్వం

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు




బోనకల్, ఏప్రిల్ 30, ప్రజాజ్యోతి:

మండలంలోని వివిధ గ్రామాల నుంచి భారీ ఎత్తున వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున భారతీయ జనతా పార్టీజిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోదరావు సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. బీజేపీ కండువా కప్పుకున్నవారిలో తూటికుంట్ల గ్రామము నుండి




పాపినేని మోహన్ రావు లక్ష్మీపురం గ్రామము నుండి బయన్నేని నాగేశ్వరావు, పులుసు రవి,గార్లపాడు గ్రామం నుండి సీనియర్ జర్నలిస్టు తాత రామచంద్ర రావు వీరంతా జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో అభ్యర్థి తాండ్ర వినోద రావు సమక్షంలో పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు దేశ అభివృద్ధి నరేంద్ర మోడీ తోనే సాధ్యమని నరేంద్ర మోడీ పట్ల ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు నాగేశ్వరరావు మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.